भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर
ICAR-Central Institute for Cotton Research, Nagpur
An ISO 9001:2015 Certified Organisation

## పత్తి సాగు- తొమ్మిదవ వారపు సలహా, ఆగస్ట్ 06, 2026 నుండి 12 ఆగస్ట్ 2026 వరకు

## నేల ఆరోగ్యం, పోషణ, అలాగే చీడపీడలు మరియు తెగుళ్ల నిర్వహణపై సూచనలు

అధిక పత్తి దిగుబడులు సమతుల్యమైన నేల పోషకాలు, నీటి నిర్వహణ మరియు ముందుచూపుతో కూడిన, పర్యవేక్షణ ఆధారిత తెగుళ్లు, వ్యాధుల నివారణపై ఆధారపడి ఉంటాయి. సమగ్రమైన మరియు ఏకీకృత పంట నిర్వహణ ప్రణాళికను అమలు చేయడం ద్వారా పంట సరైన పెరుగుదలను, బలాన్ని పొందుతుంది, పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి మరియు పంటను తీవ్రమైన తెగుళ్లు, వ్యాధుల నష్టం నుండి కాపాడుతుంది.

**నేల ఆరోగ్యం మరియు పోషక యాజమాన్యం:**

- **స్థూల పోషకాలను వాడటం:** పంట మార్పిడి, సేంద్రియ సవరణలు మరియు కవర్ క్రాప్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, మరియు విత్తే ముందు చేసే నేల పరీక్ష ఆధారంగా హేతుబద్ధమైన రసాయన ఎరువులను ఉపయోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచండి.
- **సూక్ష్మ పోషకాలను అందచేయుట:** అవసరమైనప్పుడు పిచికారీల ద్వారా ద్వితీయ మరియు సూక్ష్మపోషకాల లోపాలను (జింక్, బోరాన్, మాంగనీస్ మరియు మెగ్నీషియం వంటివి) ముందుగానే పరిష్కరించండి.

**సమగ్ర తెగుళ్ల యాజమాన్యం**

- **ముందు జాగ్రత్త చెరియలు:** మొక్కల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి మరియు తెగుళ్ల ఉధృతిని తగ్గించడానికి, సరైన క్షేత్ర పరిశుభ్రతతో పాటు విత్తన మరియు నేల చికిత్సలుగా జీవన పురుగుమందులు మరియు జీవన ఎరువులను వాడటం వంటి సమగ్ర సాగు పద్ధతుల ద్వారా నేల మరియు ఆకుల ద్వారా వ్యాపించే వ్యాధికారక జీవులను అదుపు చేయాలి.
- **ఆకులపై వ్యాపించే తెగుళ్లను అదుపు చేయడం:** గాలిలో అధిక తేమ ఉన్న ప్రాంతాలలో పొలాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి, మరియు వ్యాధి వేగంగా అభివృద్ధి చెంది వ్యాప్తి చెందడానికి పర్యావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే, సిఫార్సు చేయబడిన శిలీంధ్రనాశకాలను ఉధృతిని బట్టి వాడాలి.

**సమగ్ర పురుగుల యాజమాన్యం**


- **క్షేత్ర పరిశీలన నిర్వహించండి:** కాయతొలుచు పురుగులతో పాటు, రసం పీల్చే పురుగులు (తామర, పేనుబంక, పచ్చ దోమ మరియు నల్లి ) పర్యవేక్షించడానికి వారానికి ఒకసారి క్షేత్ర పరిశీలన చేయండి.
- **లింగాకర్షక బుట్టలు మరియు జీవ సంబంధిత పురుగుమందులను ఉపయోగించండి:** తల్లి రెక్కల పురుగుల ఉనికిని గమనించడానికి పొలం లో బుట్టలు పెట్టాలి, రెక్కల పురుగు గ్రుడ్డు పెట్టె సమయాన్ని గమనించాలి మరియు సేంద్రీయ, సహజ, లేదా మొక్కల ఆధారిత పురుగుమందులను వాడటానికి పంట మొదటి దశలోనే చూడాలి.
- **సహజ శత్రువులను సంరక్షించండి:** అన్ని రకాలా పురుగుమందులు బదులుగా ఎంపిక చేసిన పురుగుమందులను ఎంచుకోవడం ద్వారా అక్షింతల పురుగులు , లేస్‌వింగ్స్ మరియు బిగ్-ఐడ్ బగ్స్ వంటి ప్రయోజనకరమైన కీటకాలను కాపాడండి.
- **రసాయన పురుగుమందులను మితంగా వాడటం:** లేబుల్‌పై సిఫార్సు చేయబడిన రసాయన పురుగుమందులను చివరి ప్రయత్నంగా మాత్రమే ఉపయోగించండి; పురుగులు ఆర్థిక నష్ట పరిమితి స్థాయికు చేరినప్పుడు మాత్రమే వాటిని ఉపయోగించాలి.

भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर

**ICAR-Central Institute for Cotton Research, Nagpur**

An ISO 9001:2015 Certified Organisation

# పత్తి సాగు- తొమ్మిదవ వారపు సలహా, ఆగస్ట్ 06, 2026 నుండి 12 ఆగస్ట్ 2026 వరకు

| ఆంధ్ర ప్రదేశ్ | | గత వారంలో అసలైన వర్షపాతం (mm) | | | | | | | వచ్చే వారంలో వర్షపాతం అంచనా (mm) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆగస్ట్ | | | | | | | ఆగస్ట్ | | | | |
| | | 28 | 29 | 30 | 31 | 01 | 02 | 03 | 05 | 06 | 07 | 08 | 09 |
|  | గుంటూరు | 6 | 1 | 2 | 1 | 1.3 | 3 | 0 | 6.8 | 4.6 | 2.5 | 0.4 | 1.7 |
| | ప్రకాశం | 0 | 1 | 0 | 11 | 13 | 4 | 0 | 1.4 | 1 | 2 | 0.7 | 0.5 |
| వర్షపాతం మొత్తం మరియు రంగు | | 0.1 to 2.4 mm | | 2.5 to 15.5 mm | | 15.6 to 64.4 mm | | | | 64.5 to 115.5 mm | | 115.6 to 204.4 | |
| వర్షపాత వర్గం | | చాలా తక్కువ వర్షపాతం | | తేలికపాటి వర్షపాతం | | మోస్తరు వర్షపాతం | | | | భారీ వర్షపాతం | | అతి భారీ వర్షపాతం | |

**పంట పరిస్థితి:**

గుంటూరులో ప్రత్తి విత్తటం దాదాపు పూర్తయింది. మిగిలిన పొలాల్లో నేల తయారీ మరియు శుభ్రం చేసే పనులు పూర్తయ్యాయి; 60-75 మి.మీ మేర తగినంత వర్షం కురవగానే విత్తనాలు వేయడానికి అవి సిద్ధంగా ఉన్నాయి.

నంద్యాలలో, ముందుగా విత్తిన పంట ప్రస్తుతం 31 నుండి 61 రోజుల శాఖీయ మరియు పూత మొగ్గ దశలలో ఉంది. నేలలో తగినంత తేమ ఉండి, ఒక వారంలో 70-80 మి.మీ. మంచి వర్షపాతం నమోదైన తర్వాతే విత్తనం వేయాలని సూచించడమైనది; అలాగే, తాత్కాలికంగా వర్షాలు లేని సమయాలను తట్టుకునేందుకు లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున యూరియాను పిచికారీ చేయాలి. పైపాటు ఎరువులు వేసుకోవాలి

**సలహా:**

గుంటూరు లో రైతులు లోతు దుక్కిలు దున్నుకోవాలి, దానివలన కోశస్థ దశలో ఉండే గులాబీ రంగు పురుగు మరియు కలుపు మొక్కలను నివారించవచ్చు. పొలం లో దిబ్బ ఎరువు వేసుకోవాలి. తక్కువ కాల పరిమితిగల విత్తనాలను ఎంచుకోవాలి. నెల ద్వారా సంక్రమించే తెగుళ్లను అరికట్టడానికి విత్తనం వేసేటప్పుడు కిలో విత్తనానికి 3.5 గ్రా కార్బాక్సిన్ 37.5% + థైరం 37.5% DS లేదా 100 కిలోల పశువుల ఎరువులో లేదా ఫ్లూక్సపిరోడ్ (333 గ్రా/లి ) @ 1.5ml/kg విత్తనానికి లేదా టెట్రాకోనోజోలె 11.6% SL @ 1.5ml/kg విత్తనానికి విత్తనశుద్ధి చేస్తే విత్తనం ద్వారా సంక్రమించే రోగాలల్ను అరికట్టవచ్చు. అజాతోబాక్టర్, పీసబ్ మరియు కేఎంబి @ 10ml కిలో విత్తనానికి, ట్రైకోడెర్మా హరజనీయం 2.5 కిలో హెక్టార కు కలపాలి. 80-100 mm వర్షపాతం నమోదు అయినప్పుడు విత్తనము వేస్కుకోవడం ద్వారా విత్తనం మొలకెత్తుకుపోయే సమస్య తగ్గించవచ్చు. ప్రత్తి విత్తిన 48 గంటలలోపు కలుపు నివారణకు పెండిమేథాలిన్ 38.7% CS ఎకరాకు 700ml మందును 200 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. విత్తిన 30 రోజులలోపు ఎకరాకు 60 కిలోల భాస్వారమ్, 50 కిలోల నత్రజని (N) మరియు 20 కిలోల పొటాష్ (K2O) చొప్పున భూమిలో వేయాలి.

నంద్యాలలో, 70-80 వర్షం పడి , నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు విత్తనాలు వేయాలని, మరియు తాత్కాలిక పొడి వాతావరణాన్ని తట్టుకోవడానికి లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున యూరియాను పిచికారీ చేయాలీ . రసం పీల్చే పురుగుల నివారణకు, ఎకరానికి 1 లీటరు చొప్పున (200 లీటర్ల నీటిలో) వేప నూనెను పిచికారీ చేయాలి. TSV వైరస్ వ్యాప్తిని నివారించడానికి గట్లపై ఉన్న కలుపును తొలగించాలి. తేమ ఒత్తిడిని నియంత్రించడానికి, తదుపరి వర్షాలు పడే వరకు వారానికి రెండుసార్లు లీటరు నీటికి 20 గ్రాముల యూరియాను లేదా లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున 13-0-45ను పిచికారీ చేయాలి.

भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर

**ICAR-Central Institute for Cotton Research, Nagpur**

An ISO 9001:2015 Certified Organisation

# పత్తి సాగు- తొమ్మిదవ వారపు సలహా, ఆగస్ట్ 06, 2026 నుండి 12 ఆగస్ట్ 2026 వరకు

| తెలంగాణ | | గత వారంలో అసలైన వర్షపాతం (mm) | | | | | | | వచ్చే వారంలో వర్షపాతం అంచనా (mm) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆగస్ట్ | | | | | | | ఆగస్ట్ | | | | |
| | | 28 | 29 | 30 | 31 | 01 | 02 | 03 | 05 | 06 | 07 | 08 | 09 |
|  | ఆదిలాబాద్ | 2 | 57 | 48 | 64 | 0 | 17 | 0 | 1.6 | 1.1 | 0.9 | 1.8 | 3 |
| | వరంగల్ | 3 | 21 | 13 | 8 | 4 | 0 | 0 | 7.1 | 7.7 | 4.9 | 2.2 | 2.7 |
| | ఖమ్మం | 3 | 3 | 12 | 2 | 7.4 | 1 | 5 | 6.8 | 6.9 | 4.8 | 5.3 | 1.9 |
| | కరీంనగర్ | 20 | 126 | 117 | 77 | 0.2 | 6.7 | 0 | 6.9 | 2 | 0.7 | 1.5 | 2.4 |
| | మహబూబనగర్ | 0.8 | 0.6 | 63 | 7 | 2 | 0 | 10 | 1.1 | 1.6 | 0.7 | 0.8 | 0.3 |
| వర్షపాతం మొత్తం మరియు రంగు | | 0.1 to 2.4 mm | | 2.5 to 15.5 mm | | 15.6 to 64.4 mm | | | | 64.5 to 115.5 mm | | 115.6 to 204.4 | |
| వర్షపాత వర్గం | | చాలా తక్కువ వర్షపాతం | | తేలికపాటి వర్షపాతం | | మోస్తరు వర్షపాతం | | | | భారీ వర్షపాతం | | అతి భారీ వర్షపాతం | |

**పంట పరిస్థితి:**

ఆదిలాబాద్‌లో, పంట ప్రస్తుతం 39 నుండి 44 రోజుల శాఖీయ దశలో ఉంది. ఈ కాలంలో N:P:K ఎరువులను పైపాటుగా వేయడం, అంతర కృషి పనులు, కలుపు తీయడం మరియు పురుగుమందుల పిచికారీ వంటి చర్యలు చేపట్టారు. పేనుబంక చాలా తక్కువగానూ, పచ్చదోమ మరియు తామర పురుగుల ఉధృతి మధ్యస్థంగానూ గమనించబడింది.

**సలహా:**

ఆదిలాబాద్‌లో, పత్తిలో గడ్డి జాతి కలుపు మొక్కల కోసం మొలకలు వచ్చిన తర్వాత వాడే కలుపు సంహారక మందు క్విజలోఫాప్ ఇథైల్ @ 2 మి.లీ లేదా ప్రోపాక్విజోఫాప్ @ 1.25 మి.లీ / లీటరు, వెడల్పాటి ఆకుల కలుపు మొక్కల కోసం పైరిథియోబాక్ సోడియం @ 1.25 మి.లీ/లీటరు చొప్పున పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. రసం పీల్చే పురుగుల నియంత్రణ కోసం, నాటిన 30, 45, 60 రోజుల తర్వాత ఇమిడాక్లోప్రిడ్/ఫ్లోనికామిడ్‌ను నీటితో 1:20 నిష్పత్తిలో కలిపి కాండంపై పూయండి. పచ్చ దోమ మరియు తామర పురుగుల నియంత్రించడానికి ఫిప్రోనిల్ + ఇమిడాక్లోప్రిడ్‌ను 0.2 గ్రా/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయండి. పెను బంక మరియు పచ్చ దోమ నియంత్రించడానికి ఏస్‌ఫేట్ + ఇమిడాక్లోప్రిడ్‌ను 2 గ్రా/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయండి.